ప్రజాశక్తి

సోమవారం 22 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

విద్యుత్తు ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తున్న హోం మంత్రి అనిత

మౌలిక సదుపాయాల కల్పనకు

అధిక ప్రాధాన్యత

- హోం మంత్రి అనిత
- అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-టంగుటూరు

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. ఆదివారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ▶ 2లో

బహిరంగ సభలో మాట్లాడుతున్న అంగన్‌వాడీల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ఐక్య ఉద్యమాల ద్వారానే

హక్కుల సాధన

- 'అంగన్వాడీల' అసోసియేషన్ రాష్ట్ర మహాసభల సందర్భంగా భారీ ర్యాలీ, బహిరంగ సభ

5లో ▲

ఒంగోలులో అంగన్‌వాడీల భారీ ర్యాలీ

పిండ ప్రదానానికి వెళుతూ..

మృత్యుఒడికి..

- కుక్కను తప్పించబోయి.. డివైడర్‌ని ఢీకొట్టిన కారు
- ముగ్గురు దుర్మరణం..
- మార్టూరు సమీపంలో రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

పరమపదించిన పూర్వీకులకు పితృకర్మలు నిర్వహించడానికి ఓ కుటుంబం తిరుపతి నుండి పీఠాపురానికి కారులో వెళుతుండగా.. రోడ్డు దాటుతున్న కుక్కను తప్పించబోయి.. ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో కారు డివైడర్‌ను ఢీకొని.. అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మార్టూరు సమీపంలో కోలలపూడి వద్ద ఆదివారం వేకువజామున చోటుచేసుకుంది. సీఐ మాదినేని శేషగిరిరావు కథనం ▶ 2లో

ప్రమాదంలో తీవ్రంగా దెబ్బతిన్న కారు, క్షతగాత్రులను బయటకు తీస్తున్న పోలీసులు

నేటి నుంచి జీఎస్టీ తగ్గింపు

తగ్గనున్న పలు వస్తువుల ధరలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను (జీఎస్టీ)లో భారీ మార్పులు చేసింది. సోమవారం నుంచి 5, 18 శాతం పన్ను శ్లాబులు మాత్రమే అమలులో ఉండనున్నాయి. ఈ కారణంగా చాలా రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చిన నేపథ్యంలో సుమారుగా 375 రకాల వస్తువులు ధరలు తగ్గనున్నాయి. డైరీ ఉత్పత్తులు, కార్లు, బైక్‌లు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు భారీగా తగ్గుతున్నాయి.

ఆహార పదార్థాల జాబితాలో ఘనీభవించిన పాలు, బిస్కెట్లు, కార్న్ ఫ్లేక్స్, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్ పల్ప్, ఫ్రూట్ జూస్, నెయ్యి, ఐస్ క్రీమ్, జామ్, ఫ్రూట్ జెలీస్, కెచప్, ఉప్పు, పనీర్, మాంసం, ప్యాకేజ్డ్ కొబ్బరీ నీళ్లు ఉన్నాయి. వీటితో పాటు షేవ్ లోషన్, ఫేస్ క్రీమ్, ఫేస్ పౌడర్, హెయిర్ ఆయిల్, షాంపూ, షేవింగ్ క్రీమ్, టాల్కమ్ పౌడర్, టూత్ బ్రస్, టాయిలెట్ సబ్బులు ధరలు తగ్గే జాబితాలో ఉన్నాయి. ఎయిర్ కండీషనర్లు, డిష్ వాషర్స్, టీవీలు, వాషింగ్ మెషన్స్ ధరలు తగ్గుతాయి. వైద్యానికి సంబంధించి డయాగ్నస్టిక్ కిట్లు, గ్లూకో మీటర్లు, మెడికల్ డివైజులపై జీఎస్టీ 5 శాతానికి తగ్గనుంది. వాటిపై ఎంఆర్‌పీ ధరలను తగ్గించాలని కేంద్రం ఫార్మసీ కంపెనీలను ఆదేశించింది. అలానే ఫిట్‌నెస్ సెంటర్స్, హెల్త్ క్లబ్స్, సెలూన్స్, యోగా కేంద్రాల వంటి వాటిపై జీఎస్టీ తగ్గడంతో వాటి ధరలు తగ్గుతాయి. గృహ నిర్మాణ రంగంలో సిమెంట్ ధరలపై జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి తగ్గుతుంది. దీంతో నిర్మాణ ఖర్చులు తగ్గనుంది. ఇంటి కొనుగోలు, నిర్మాణాలకు జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రయోజనం కలగనుంది. కార్లు, టూవీలర్లు ఇతర వాహనాలపై జీఎస్టీ తగ్గుతుంది. చిన్న కార్లపై జీఎస్టీని 18 శాతానికి ▶ 2లో

పిండ ప్రదానానికి వెళుతూ.. మృత్యుఒడికి..

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం.. తిరుపతి పట్టణంలోని కొరమేనుగుంట ప్రాంతానికి చెందిన రేడియటర్ మెకానిక్ గా పనిచేస్తున్న దామర్ల గణేష్‌బాబు తమ పూర్వీకులకు కష్ణ నదిలో పిండ ప్రధానం చేయడానికి భార్య పద్మజ, తల్లిదండ్రులు దామెర్ల వెంకట సుబ్బాయమ్మ(65), లక్ష్మణ (75), పెద్ద కుమారుడు హేమంత్ (25)తో కలిసి పిఠాపురం వెళ్ళడానికి ఆదివారం రాత్రి బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు బొల్లాపల్లి టోల్ ప్లాజా దాటగానే జాతీయరహదారిపై ఒక్క సారిగా కుక్క అడ్డురావడంతో కారు నడుపుతున్న హేమంత్ కుక్కను తప్పించడానికి సడన్‌గా బ్రేక్ వేశాడు. దీంతో వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టుకుంటూ డివైడర్ ని .ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హేమంత్, తాతయ్య, నాయనమ్మలు దామెర్ల లక్ష్మణ, సుబ్బాయమ్మ ప్రమాద తీవ్రతకు అక్కడికక్కడే మతి చెందారు. గణేష్ బాబు, అయన భార్య పద్మజ తీవ్రంగా గాయపడ్డారు. సీఐ శేషగిరిరావు కారులో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను హై వే అంబులెన్సులో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తల్లడిల్లిన బంధువులు

ప్రమాదానికి గురైన గణేష్‌బాబు కుటుంబానికి మంగళగిరి, వినుకొండ, చిలకలూరిపేటలో బంధువులు ఉండటంతో ప్రమాద వార్త తెలుసుకొని వారు పెద్దఎత్తున మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. ముగ్గురి మతదేహాలను చూసి బంధువులు తల్లడిల్లిపోయారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన హేమంత్ తన ఇంట్లో కుక్కలను పెంచుకుంటాడని.. ఈ క్రమంలో రోడ్డుపై ఎదురు వచ్చిన కుక్కను కాపాడబోయి ప్రాణాలు కోల్పోయాడని వారు విలపించిన తీరు చూపరులను కలిచివేసింది.

పోస్ట్‌మార్టం కోసం పడిగాపులు

ఆదివారం కావడంతో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డ్యూటీ డాక్టర్ తప్ప ఇతర వైద్యులు అందుబాటులో లేరు. పోస్ట్‌మార్టం చేయాల్సిన మహిళా వైద్యురాలు డెలివరీ కేసు రావడంతో తాను పోస్ట్‌మార్టం చేయలేనని మరొక డాక్టర్ చేస్తారని తెలిపారు. పోస్ట్‌మార్టం చేయడానికి అప్పటికప్పుడు వచ్చిన మరో డాక్టర్ కరెంట్ లేదని లేట్ అవుతుందని చెప్పడంతో తమ వారి మతదేహాలకు పోస్ట్‌మార్టం చేయడంలో జరుగుతున్న జాప్యం పట్ల బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మతదేహాలను తీసుకొని తిరుపతి వెళ్లాలని.. సాయంత్రం వరకు కూడా ఎవరు పోస్ట్‌మార్టం చేయడానికి రాకపోవడంతో హాస్పిటల్ ఆవరణలో వర్షానికి తడుస్తూ అలాగే ఉండిపోయారు.

మౌలిక సదుపాయాల కల్పనకు

అధిక ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)

ఆమె పాల్గొన్నారు. ముందుగా నాయుడుపాలెం గ్రామ ప్రవేశ మార్గంలో ఉన్న భారత రత్న బి.ఆర్.అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి.. పుష్పాంజలి ఘటించారు. ఎస్సీ కాలనీలో రూ.2 కోట్లతో చేపట్టే అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు మంత్రి అనిత శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడ శిలాఫలకాన్ని కూడా ఆమె ఆవిష్కరించారు. తదుపరి గ్రామంలో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కే.వీ. విద్యుత్తు ఉప కేంద్రాన్ని కూడా ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివద్ధికి క్షేత్రస్థాయిలో మౌలిక వసతుల కల్పన ఎంతో అవసరమని అన్నారు. అందుకే వీటి నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దష్టి సారించిందన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈ ఉప కేంద్రాన్ని ఏడాదిలోనే అందుబాటులోకి తెచ్చామన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 22వ తేదీన 50 సెంట్ల విస్తీర్ణంలో ఈ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఈ కేంద్రం వలన తూర్పు నాయుడుపాలెం, శివాపురం, మల్లవరప్పాడు, సూరారెడ్డిపాలెం, కారుమంచి, వల్లూరు, వాసేపల్లిపాడు గ్రామాలలో లోవోల్టేజీ సమస్యను నివారించవచ్చు అన్నారు. ప్రజలపై అదనపు భారం పడకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కతనిశ్చయంతో ఉన్నట్లు మంత్రి రవికుమార్ స్పష్టం చేశారు. కార్యక్రమాలలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్.దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ .నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య, యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్సన్‌బాబు, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు.

నేటి నుంచి జీఎస్‌టి తగ్గింపు

(మొదటిపేజీ తరువాయి)

తగ్గించారు. షాంపూలు,స్నానపు సబ్బులు, హార్లిక్స్, కిసాన్ జామ్, వాటర్ బాటిళ్ళ ధరలు తగ్గనున్నాయి.వీటితో పాటు పాలు, పాలతో తయారయ్యే ఉత్పత్తుల ధరలు తగ్గనున్నాయి. వెన్న, నెయ్యి, ఐస్‌క్రీమ్స్, చీజ్, పనీర్, చాక్లెట్స్, బేకరీ ఉత్పత్తులు, ఫ్రోజెన్ డైరీ ఉత్పత్తులు, పొటాటో స్నాక్స్, ఘనీభవించిన పాల ధరలు తగ్గుతాయి.

వస్తువుల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలి

జీఎస్టీ తగ్గింపు కారణంగా పలు వస్తువుల ధరలు తగ్గనున్న నేపథ్యంలో వినియోగదారులు ప్యాకింగ్ చేసిన వస్తువులు కొనుగోలు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాల్సి ఉంది. సెప్టెంబర్ 22కు ముందు తయారై ప్యాకింగ్ చేసిన వస్తువులపై కొత్త ఎంఆర్‌పీతో స్టిక్కర్లు అతికించేందుకు కేంద్రం అనుమతించింది. అయితే పాత ఎంఆర్‌పీ కనిపించేలా ఉండాలని స్పష్టం చేసింది. అంటే పాత, కొత్త ఎంఆర్‌పీ ధరలు వస్తువుపై కనిపించాలి. ఇలా ఉంటేనే సదరు వస్తువు కొత్త ధర ఏది, ఎంత మేర తగ్గింది అనే విషయం వినియోగదారునికి తెలుస్తుంది. అలా రెండు ధరలు లేకుంటే కొందరు దుకాణదారులు పాత ధరలకే విక్రయించి అదనంగా వసూలు చేసే ప్రమాదం ఉంది.సోమవారం నుంచి పాత్ స్టాక్‌ను కూడా కొత్త రేట్లతోనే విక్రయించాలి. పాత స్టాక్ కదా అని పాత ధరతో విక్రయిస్తుంటే ప్రశ్నించాలి. తగ్గిన జీఎస్టీ రేట్ల ప్రకారమే ధర ఉండాలి. ఇందుకోసం వినియోగదారులు వస్తువులు కొని బిల్లులు చెల్లించేటప్పుడు బిల్లు అడిగి తీసుకుని అందులో పాత ధర వేశారా లేక కొత్త ధర వేశారా అనేది చూడాలి. పాత ధర వేసి ఉంటే ప్రశ్నించాలి. కొత్త ధరతో మాత్రమే కొనుగోలు చేయాలి. లేదంటే నష్టపోయే ప్రమాదం ఉంది.

మృతుని కుటుంబానికి టీడీపీ నాయకుల సాయం

ప్రజాశక్తి-గిద్దలూరు

సాయం అందిస్తున్న టీడీపీ నాయకులు

పట్టణంలోని 14వ వార్డు అర్బన్ కాలనీలో నివాసం ఉంటున్న కందుకూరి చెన్నకేశవులు(26) ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ టీడీపీ నాయకులు పలువురు ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ టీడీపీ నాయకులు తమవంతు సాయంగా రూ.18,500 మృతుని తండ్రి వెంకటేశ్వర్లుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ ఇన్‌ఛార్జి బోయిలపల్లి కిషోర్, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కౌన్సిలర్ లొక్కు రమేష్, టీడీపీ నాయకులు మండ్ల శ్రీనివాసులు, ఉలాపు బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు 'సహకార' అధ్యక్షుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-పెద్దారవీడు

వెన్నా బోడిరెడ్డి, చింతకుంట రాజేశ్వరరెడ్డి

మండలం కేంద్రమైన పెద్దారవీడులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం జరగనుంది. పెద్దారవీడు సొసైటీ చైర్మన్‌గా చింతకుంట రాజేశ్వరరెడ్డి, చట్లమిట్ల సొసైటీ చైర్మన్‌గా వెన్నా బోడిరెడ్డి ప్రమాణ సీకారం చేయనున్నారు. వారితో పాటు ఆ రెండు సొసైటీలకు పలువురు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ వేడుకకు భారీ ఏర్పాట్లు జరిగాయి. టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సారథ్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి కీలక నేతలు పాల్గొంటారు.

మహారాజశ్రీ

మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 450/2023

దుగ్గిరెడ్డి వెంకట నాగ సురేఖ ..... వాది

వర్సెస్

బట్టగిరి పెద్ద కాశమ్మ మరియు ఇతరులు .... ప్రతివాదులు

టు,
పునుగోటి అపర్ణ, భర్త: పెద్ద వెంకటేశ్వర్లు
డోర్ నెం: 2-82, యూనియన్ బ్యాంకు దగ్గర,
కొనకనమిట్ల గ్రామం, కొనకనమిట్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది మీ పైన, మరి కొంతమంది పైన భాగ పరిష్కారం నిమిత్తం దావా వేసి ఉన్నది. ఈ దావా నందు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా సమనులు పంపిననూ మీరు తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుచున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల వాయిదా 08-10-2025వ తేదీన ఉన్నది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా లేదా మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// **కోర్టు వారి ఉత్తర్వులతో** //

వాయిదా: 08-10-2025

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి,
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9490442468.

జనరల్ నోటీసు

మహారాజ శ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EA. No. 51/2025
EP. No. 69/2021
OS. No. 342/2018

షేక్ శిలార్ సాహెబ్ (డైడ్) మరియు ఇంకొందరు ...పిటిషనర్స్

V/s

దామచర్ల కోటేశ్వరమ్మ (డైడ్) మరియు ఇంకొందరు ... రెస్పాండెంట్స్

To. (3వ రెస్పాండెంట్)
చెన్నారెడ్డి శ్రీలత, భర్త చెన్నారెడ్డి రాజా,
C/O. చెన్నారెడ్డి హనుమంత రావు,
ముప్పారాజువారిపాలెం ఊరు,
కొండెపి మండలం, ప్రకాశం జిల్లా

పై నంబరు EAలో మీరు 3వ రెస్పాండెంట్ అయిఉన్నారు. మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా మీకు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 09-10-2025 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా మీ యొక్క అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ యొక్క సమాధానం తెలుపుకొన వలసినది, లేని యెడల పై తెలిపిన EA మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// **కోర్టు వారి ఉత్తర్వుల మేరకు** //

ఒంగోలు
తేది : 20-09-2025 ఇట్లు
పంగులూరి గోవిందయ్య.
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ

మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 519/2023

ఇన్

ఓ.ఎస్. 450/2023

దుగ్గిరెడ్డి వెంకట నాగ సురేఖ ....పిటీషనర్/వాది

వర్సెస్

బట్టగిరి పెద్దకాశమ్మ మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
ఆర్-5) పునుగోటి అపర్ణ, భర్త: పెద్ద వెంకటేశ్వర్లు
డోర్ నెం: 2-82, యూనియన్ బ్యాంకు దగ్గర,
కొనకనమిట్ల గ్రామం, కొనకనమిట్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది మీ పైన, మరి కొంతమంది దావా దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు పై నెంబరు ఐ.ఎ. నెంబరున మధ్యంతర ఉత్తర్వులు కోరుచూ పిటీషన్‌ను దాఖలు చేసి ఉన్నారు. ఐ.ఎ. నందు కోర్టు వారి ద్వారా ఐ.ఎ. నోటీసులు పంపిననూ తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుచున్నారు. కావున పేపరు ప్రకటన ద్వారా ఐ.ఎ. నోటీసులు జారీ చేయమని ఆర్డర్ వేసి యున్నారు. కావున మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల వాయిదా 08-10-2025వ తేదీన ఉన్నది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా లేదా మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// **కోర్టు వారి ఉత్తర్వులతో** //

వాయిదా: 08-10-2025

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి,
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9490442468.

కోర్టు నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

EP. No..43/2025
O.S.No. 1046/2019

మారెళ్ళ రమేష్ బాబు అలియాస్ రమేష్ ......డి.హెచ్.ఆర్

వర్సెస్

తాటిపర్తి జనార్ధన్ రెడ్డి .... జె.డి.ఆర్

To
జె.డి.ఆర్.
తాటిపర్తి జనార్ధన్ రెడ్డి, తండ్రి పిచ్చిరెడ్డి,
అల్లూరు గ్రామం, కొత్తపట్నం మండలం,
ప్రకాశం జిల్లా,

పై నెంబరు కేసులో మీరు జె.డి.ఆర్ అయియున్నారు. మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ న్యూస్ పేపరు ఒంగోలు ఎడిషన్‌లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియ పరచుటకు ఆర్డరువేసినారు. మీరు ఈ ప్రకటన ను చూసిన పిదప తేది:08-10-2025 ఉదయం 10:30 గం.లకు మీరు గానీ, మీ తరఫున లాయరు గానీ కోర్టువారి ఎదుట హజరై మీకు పై తెలిపిన ఇ.పిలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన ఇ.పిను కోర్టువారు మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// **కోర్టు వారి ఉత్తర్వుల మేరకు** //

ఒంగోలు,
తేది : 21-09-2025 ఇట్లు
పంగులూరి గోవిందయ్య,
వాది తరఫున న్యాయవాది,
ఒంగోలు.

జనరల్ నోటీసు

మహారాజ శ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EA. No. 50/2025
EP. No. 69/2021
OS. No. 342/2018

షేక్ శిలార్ సాహెబ్ (డైడ్) మరియు ఇంకొందరు .... పిటిషనర్స్

V/s

దామచర్ల కోటేశ్వరమ్మ (డైడ్) మరియు ఇంకొందరు ... రెస్పాండెంట్స్

To. (3వ రెస్పాండెంట్)
చెన్నారెడ్డి శ్రీలత, భర్త చెన్నారెడ్డి రాజా,
C/O.. చెన్నారెడ్డి హనుమంత రావు,
ముప్పారాజువారిపాలెం ఊరు,
కొండెపి మండలం, ప్రకాశం జిల్లా

పై నంబరు EAలో మీరు 3వ రెస్పాండెంట్ అయిఉన్నారు. మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా మీకు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 09-10-2025 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా మీ యొక్క అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ యొక్క సమాధానం తెలుపుకొన వలసినది, లేని యెడల పై తెలిపిన EA మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// **కోర్టు వారి ఉత్తర్వుల మేరకు** //

ఒంగోలు
తేది : 20-09-2025 ఇట్లు
పంగులూరి గోవిందయ్య.
అడ్వకేట్, ఒంగోలు

నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.NO. 1200/2025

ఇన్

A.S NO. /2025

కొమ్మినేని సీతారామయ్య .... అప్పీలెంట్ /డిపెండెంట్/ పిటిషనర్

వర్సెస్

శ్రీ సత్య నారాయణ ట్రేడర్స్ మరియు ఇతరులు ...రెస్పాండెంట్/ వాదులు

To
R3) గుర్రం సుబ్బారావు
తండ్రి సత్యనారాయణ, వయస్సు 49 సంవత్సరాలు,
R/o వంకాయలపాడు గ్రామం, ఇంకోల్లు మండలం,
బాపట్ల జిల్లా

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్ నీ మీద కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున ఈ కేసులో మీకు నోటీసు నిమిత్తము అనేక పర్యాయములు రిజిస్టర్ పోస్టు ద్వారా మరియు కోర్టు ద్వారా పంపిననూ తీసుకోనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపర్ ద్వారా మీకు నోటిసు పంపడమైనది కావున మీరు తేది 13-10-2025న ఉదయం గం 10.30.నిమిషాలకి స్వయంగా గాని లేదా లాయర్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీఆక్షేపణలు తెలుపుకొన వలయను లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది

వాయిదా తేది : 13-10-2025

ఇట్లు
యర్రాకుల శ్రీనివాసరావు
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు

ప్రజాశక్తి 3
సోమవారం 22 సెప్టెంబర్ 2025

నివాళులర్పిస్తున్న యూనియన్ నాయకులు

అంగన్వాడీ కార్యకర్త నాగేంద్రమ్మ మృతి పట్ల సంతాపం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలం నందన మారెళ్ల అంగన్వాడీ కార్యకర్త వంకాయలపాటి నాగేంద్రమ్మ (51) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మృతురాలికి భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు నాగేంద్రమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పిసి కేశవరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సీత, సౌందర్య, తిరుపతమ్మ, అనురాధ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్‌లో జరుగుతున్న సీపీఐ 25వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఆదివారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయం ముందు జెండాను నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, కేవీ కృష్ణగౌడ్, మన్నె సాంబశివరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎన్ఆర్ఐ మృతి

కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పిన బైక్ -మృతుడు ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

ప్రజాశక్తి-కనిగిరి

సుధీర్ రెడ్డి మృతదేహం

కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపు తప్పి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందిన సంఘటన కనిగిరి శివారులో ఆదివారం ఉదయం జరిగింది. కనిగిరి మున్సిపాలిటీ కొటపేటకు చెందిన ముక్కు సుధీర్ రెడ్డి (35) ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. జూన్‌లో తన తాత కర్మకాండల కార్యక్రమంలో పాల్గొనడానికి కనిగిరికి వచ్చారు. ఆదివారం ఉదయం వాకింగ్‌కి వెళ్లి మోటార్‌సైకిల్‌పై తిరిగి వస్తుండగా పామూరు-కనిగిరి రహదారిలోని విఘ్నేశ్వర రైస్‌మిల్ దగ్గర రోడ్డుపై అకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కింద పడ్డారు. తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు 108 అంబులెన్స్‌లో ముందుగా కనిగిరిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి ఒంగోలు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే చినారికట్ల వద్ద మృతి చెందారు. ఈ సంఘటనతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. యువకుడు ఆస్ట్రేలియాలో మంచి స్థాయికి చేరుకుని ఉండగా ఇలా ప్రాణాలు కోల్పోవడం స్థానికులను కలచివేసింది. ఎస్సై టి.శ్రీరామ్ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

నివాళులర్పించిన దద్దాల

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ముక్కు సుధీర్ రెడ్డి భౌతికకాయానికి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైసిపి నాయకులు గాయం బలరాం రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, గాయం ఈశ్వరమ్మ, పులి శ్రీనివాసులు రెడ్డి, యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, గాంఢ్లపర్తి ఆది నారాయణ రెడ్డి, గుంటక వెంకటరమణారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.

ప్రిన్సిపాల్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-అర్ధవీడు : అర్ధవీడు మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బండి బాలరామిరెడ్డి ఆదివార ఉద్యోగ విరమణ చేశారు. దశాబ్దాల పాటు విద్యారంగంలో సేవలందించిన ఆయన తన వృత్తి ప్రస్థానంలో అనేకమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడంలో కీలకపాత్ర పోషించారు. 2024-25 సంవత్సరానికి గాను బెస్ట్ క్లాస్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులయ్యారు. ఈయన ప్రతిభను గుర్తించి ప్రభుత్వం ఈయనకు ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందజేసింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి బిసిఓ జయ, మాజీ బీసీఓ యానాదయ్య, జాయింట్ సెక్రెటరీ సంజీవ రావు, వివిధ గురుకుల పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, ఎంపీపీ మేడూరి వెంకట్రావు, జెడ్పిటిసి విజయమ్మ, మాజీ ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, పలువురు రాజకీయ నాయకులు శాలువాలతో దంపతులను సన్మానించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దర్శి

మృతి చెందిన అచ్చారావు

గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రాజంపల్లి సమీపంలో జరిగింది. ఎస్ఐ ఎం. మురళి తెలిపిన వివరాల మేరకు.. దొనకొండ మండలం భూమన పల్లికి చెందిన డోలా అచ్చారావు (38) ఆదివారం పొదిలికి వెళ్లి తిరిగి దర్శికి వస్తున్నాడు. ఈ క్రమంలో రాజంపల్లి సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనం అచ్చారావు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అచ్చారావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మృతుడి కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. భూమనపల్లి గ్రామంలో విషాదం నెలకొంది.

డ్రోన్ ఎగురవేస్తున్న ఎస్ఐ కోటయ్య

డ్రోన్ సహకారంతో అసాంఘిక చర్యలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి-పీసీపల్లి

డ్రోన్ కెమెరా వ్యవస్థతో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చని స్థానిక ఎస్సై జి.కోటయ్య తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం, ఎలాంటి సంఘ విద్రోహ చర్యలు, అసాంఘిక చర్యలు చేపట్టిన డ్రోన్ కెమెరా ద్వారా తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. డ్రోన్ కెమెరా అనేది ఒక నిఘా వ్యవస్థని ఆయన అన్నారు. ఆదివారం సాయంత్రం పిసిపల్లి బ్యాంక్ సెంటర్‌లో డ్రోన్ కెమెరా పంపి చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎక్కడైనా చుట్టుపక్కల ప్రాంతాలలో లేదా బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కురిచేడు

మండలంలోని గంగదొనకొండ గ్రామంలో రామయ్య అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం బెల్ట్ షాపు దాడి చేశారు. అక్రమంగా 15 మద్యం సీసాలు కలిగి ఉండటంతో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులో తీసుకున్నారు. ఈ దాడులలో ఎస్సైతో పాటు ఇన్స్పెక్టర్ ఎస్.కె యూసఫ్ షరీఫ్, దర్శి ఎక్సైజ్ సిబ్బంది ఎస్.కె ఖాసిం పీరా, సిహెచ్ సాయి బాబా, కె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి

సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు సేవా కార్యక్రమాలతో ఘనంగా జరిగాయి. ఆదివారం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. స్థానిక ఎన్‌కేఆర్ బధిరుల పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, ముస్లిం యూత్ ఫోర్స్ అధ్యక్షులు ఎస్కె రఫీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాలలో మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, చీమకుర్తి సొసైటీ అధ్యక్షుడు పూకునాటి వెంకట్రావు, క్లస్టర్ ఇన్చార్జులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, కందిమళ్ల గంగాధర్ రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, పట్టణ టిడిపి కార్యదర్శి శేషయ్య, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ కూనం లేని లోకేష్, మండల కార్యదర్శి ఇస్తర్లపేడుకొండలు, గంగుల శివపార్వతి, గోగినేని శ్రీను, బి వెంకాయమ్మ, ఎస్ కె రఫీ, కర్ల ప్రసాదు, జనసేన నాయకులు నూనె వంశీకృష్ణ, నాగరాజు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు: మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే

చీమకుర్తిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

నాగులుప్పలపాడులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

బిఎన్ విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన మద్దిపాడులో టిడిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఒంగోలులో నిరుపేదలకు భోజనం ప్యాకెట్లను అందజేశారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆహారం అందజేయడం ఎంత ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ జయంత్ బాబు, సీనియర్ నాయకులు ఘటినేని అయ్యన్న, కడియాల రఘుబాబు, నల్లూరి శ్రీనివాసరావు, మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మార్నేని రాఘవ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్, ముప్పా రవి, రాయపాటి శ్రీనివాసరావు, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు శుద్ధపల్లి నరసింహారావు, కావూరి విజయ్ రాజు, ప్రభాకర్ రెడ్డి, గద్దం రవి, వడ్డంపూడి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, పెనుమాక సుధాకర్, సాయి, దాసరి రమేష్, అన్నమనేని సుబ్బారావు, మోపర్తి లాలు, మొనపాటి రామకృష్ణ, కృష్ణ మోహన్ రెడ్డి, దాసరి అక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చదలవాడలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆళ్ల నాగార్జున ఆధ్వర్యంలో 500 మందికి మొక్కలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి ఈదర వెంకట కృష్ణారావు(నాని), సొసైటీ అధ్యక్షులు మున్నంగి పున్నారెడ్డి, కోయూనిట్ ఇన్‌చార్జి మెట్టు సుబ్బయ్యనాయుడు, బీసీసెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బోయిడి బ్రహ్మరాజు పాల్గొన్నారు. ఉప్పుగుండూరులో ఎంపిటిసి మున్నంగి వెంకట్రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

మద్దిపాడులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

పేదలకు భోజనం ప్యాకెట్లు అందజేస్తున్న పోతినేని శ్రీనివాసరావు



సిఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నియోజకవర్గానికి చెందిన 13 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకునేందుకైన ఖర్చును శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సిఫార్సుతో మంజూరైన సిఎం సహాయ నిధిని చెక్కు రూపంలో లబ్ధిదారులకు రు.10,12,234 ఆదివారం అందజేశారు.

కౌలు రైతులతో మాట్లాడుతున్న తోడేటి సురేష్

కౌలు రైతుల చలో అసెంబ్లీని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - వేమూరు

భూ యజమాని అంగీకారంతో పని లేని విధంగా నూతన కౌలు చట్టం చేయాలని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం రూ.20వేలు కౌలు రైతులకు వెంటనే ఇవ్వాలని కోరుతూ ఈ నెలా 22న ఛలో అసెంబ్లీ జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తోడేటి సురేష్ కోరారు. అమృతలూరు మండలం యాడవురులో కౌలు రైతులతో కలసి ఆయన మాట్లాడారు. నూతన కౌలు చట్టాని తెస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింధని, పాత చట్టం దుర్మార్గమైందని, ఆ లోపాలు సరిచేస్తామని అధికారంలో రాగానే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామసభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇస్తామని చెప్పి నమ్మబలికి ఇప్పటికి ఒక్క రూపాయి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం విజయవాడ నుండి ఛలో అసెంబ్లీ జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కౌలు రైతులు దున్న బాలాజి, చందోలు కిరణ్ బాబు, పులి సిసింద్రీ, చందోలు శ్రీకాంత్, ఎర్రజల కుమారి, గంగాధర్ పాల్గొన్నారు.

వేడుకల్లో మాట్లాడుతున్న కళాశాల ప్రతినిధులు

ఘనంగా డిప్లొమా డే వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక చీరాల ఇంజినీరింగ్ అటానమస్ కాలేజీలో విద్యార్థులు డిప్లొమా డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్లకు చెందిన శాస్త్రవేత్త, ఎంటర్ప్రెన్యూర్ డాక్టర్ అనంత నగేష్ బాబు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కొల్లి రవికుమార్ విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల సిఇఓ వేణు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సాంకేతిక రంగంలో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో సిఇసి హెచ్ఓడి భవాని శంకర్, డిప్లొమా ఇన్‌చార్జ్ కె రాజ్యలక్ష్మి, విభాగాధిపతులు ఎం అసీర్వాదం, పీ రజని పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం ఐక్య పోరాటాలు

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమా మహేశ్వరరావు

ప్రజాశక్తి - అద్దంకి

కార్మిక వర్గ రాజ్య నిర్మాణమే ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గమని, ఆదిశగా రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ శ్రామికులతో కలిసి సిఐటియు సారధ్యంలో కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమా మహేశ్వరరావు చెప్పారు. సిఐటియు మండల 3వ మహాసభలో ఆయన మాట్లాడారు. సిఐటియు సీనియర్ నాయకులు పి తిరుపతిరెడ్డి సిఐటియు జెండా ఆవిష్కరించారు. గుంజి వెంకటరావు సభా ప్రాంగణంలో అలివేలు, తిరుపతిరెడ్డి అధ్యక్షవర్గంగా గడిచిన మూడేళ్ళలో ప్రజా ఉద్యమంలో మరణించిన అమరవీరులకు సంతాపం ప్రకటించారు. అనంతరం జరిగిన సభలో ఉమా మహేశ్వరావు మాట్లాడుతూ దేశంలో కోటిమంది సభ్యత్వంతో ఐక్య ఉద్యమాల సారధిగా సిఐటియు అగ్రస్థానంలో ఉందన్నారు. దేశ వ్యాపితంగా గడిచిన మూడేళ్ళలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, కార్మిక వర్గం ఎదుర్కొన్న సవాళ్ళను సమీక్షించుకుని భవిష్యత్తు ఉద్యమాల దిక్సూచిగా డిసెంబర్ 31నుండి జనవరి 4 వరకు సిఐటియు జాతీయ మహాసభలు విశాఖనగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేందుకు, కార్మికుల శ్రమను

సిఐటియు మహాసభలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

లూటీ చేసేందుకు పని గంటల సమయాన్ని 8 గంటల నుండి 13 గంటలకు పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ నివేదికలు కార్మిక వర్గం తీసుకుంటున్న ఆహారం, ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని 7గంటల పని విధానాన్ని అమలు చేయాలని నిర్దేశిస్తే దానికి భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల కోరికలకు అనుగుణంగా విధానాలు రూపొందిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష ప్రాంతీ య పార్టీలు మూడు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభు త్వానికి కట్టు బానిసలుగా మారారని ఆరోపించారు. సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత మూడేళ్ల కార్మిక వర్గం నిర్వహించిన కార్యకలా పాల నివేదికను ప్రవేశపెట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందర్ మాట్లాడుతూ అద్దంకి ప్రాంతంలో వివిధ రంగాలలో ఉన్న కార్మిక వర్గ స్థితిగతులను వివరించారు. వారందరినీ సంఘటితం చేయడం ద్వారా బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించవచ్చని అన్నారు. ఆ దిశగా నూతన కమిటీ కృషి చేయాలని అన్నారు. అలాగే ఈ నెల 27, 28 తేదీల్లో రేపల్లెలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను, డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, ఆర్థికంగా, హార్దికంగా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నూతన కమిటీ కన్వినర్‌గా 'తంగిరాల'

సిఐటియు నూతన కమిటీ ఎన్నుకున్నారు. తంగిరాల వెంకటేశ్వర్లు కన్వీనర్, తిరుపతిరెడ్డి కో కన్వీనర్, సామియేలు, ఆదాము, శారద, కోటేశ్వరమ్మ, భాష తదితరులు 12 మందితో కూడిన నూతన కమిటీని మహాసభ ఎన్నుకుంది. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆదాము, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ నాయకులు కెవి రాజు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు డివివి సుబ్బారావు, ఫ్రూట్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు కోటేశ్వరరావు, మధ్యాహ్న భోజన కార్మికులు, మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఆషా, విఆర్ఎలు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి

సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్ధయ్య

ప్రజాశక్తి - పంగులూరు

పేదల ఆరోగ్యం, వారి ఆర్థిక పరిస్థితులు కాపాడేందుకు గంగవరం ఆరోగ్య, సంక్షేమ వేదిక కృషి చేస్తుందని సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్ధయ్య అన్నారు. గంగవరం ఆరోగ్య, సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఇంకొల్లు మండలం గంగవరంలోని మంచాల వెంకటరామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత రెగ్యులర్ మెడికల్ క్యాంపులో ఆయన మాట్లాడారు. ఈ మెడికల్ క్యాంపు దాతల సహకారంతో నడుస్తుందని చెప్పారు. గంగవరం ప్రాంతంలో మంచి వైద్యుడిగా పేరున్న డాక్టర్ వలేటి కాంతారావు ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులేనని అన్నారు. ఆయన అనేకమంది పేదలకు వైద్య సహాయం అందించారని చెప్పారు. డాక్టర్ వలేటి కాంతారావు ఆయన సతీమణి పద్మావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు వలేటి మోహనరావు, ఆదిశేషమ్మ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ మంచాల రమేష్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు బిపి, షుగర్ సమస్యలతో బాధపడుతున్నారని, ప్రవేట్ హాస్పిటల్స్ లో రూ.వేలల్లో ఖర్చు పెట్టాల్సి వస్తుందని అన్నారు. ఆ ఖర్చులు లేకుండా పేదలకు మంచి వైద్యం, మందులు

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

అందించాలనే లక్ష్యంతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్యాంపు కన్వీనర్ కె బాలచందర్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా రెగ్యులర్గా ప్రతి రెండు నెలలకు ఒకసారి క్యాంపు నడుపుతున్నామని తెలిపారు. పేదలు ఉపయోగించుకొని వైద్య సేవలు పొందాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మంచాల రమేష్ కుమార్, డాక్టర్ ఎ సాంబయ్య రోగులను పరీక్షించి మందులు అందజేశారు. మందులు విభాగంలో కె బాలచందర్, తలపనేని రామారావు, సృజన, పి వినోద్, ఎ నాని, అజయ్ కుమార్ పనిచేశారు. వలేటి సుబ్బాయమ్మ, టివి సుబ్బారావు (విశాఖ), తన్నీరు గోవిందరావు బిపి చూసి, ఓపివి భాగంలో పని చేశారు. కార్యక్రమంలో కందిమల్ల రామ కోటేశ్వరరావు, బోడెంపూడి సూరిబాబు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నగరం

సిఐటియు జిల్లా మహాసభలు ఈనెల 27, 28 తేదీల్లో రేపల్లెలో జరుగుతున్న సందర్భంగా 27న జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభకు కార్మికులు తరలిరావాలని కరపత్రాలు పంపిణీ చేశారు. పోస్టర్స్ ఆవిష్కరించి విస్తృతంగా ప్రచారం చేశారు. ముఠావర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. ఉద్యమాల చరిత్ర గలిగిన రేపల్లెలో కార్మిక సమస్యల పరిష్కారం లక్ష్యంగా జరుగుతున్న సిఐటియు జిల్లా ద్వితీయ మహాసభల్లో భాగంగా కార్మిక ప్రదర్శన, నెహ్రూ బొమ్మ వద్ద బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని కోరారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న ముఠా, ఆటో, భవన నిర్మాణం కార్మికులకు ప్రమాదాలు జరిగితే భద్రత లేకుండా పోతుందని అన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాద బీమాలు పథకాలు అమలు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు మణిలాల్

చేస్తున్నామని చెబుతున్నప్పటికీ ప్రమాదాలు జరిగి చనిపోతే నష్టపరిహారాలు అందటం లేదని అన్నారు. వీటన్నిటిపై సిఐటియు మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు. భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండలం కార్యదర్శి కె గోపి, ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి మరియదాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం చంద్రరావు, ఆటో, రిక్షా తదితర సంఘాల నాయకులు బంగారయ్య, శీను, ఏషోభు, రాంబాబు, సిఐటియు నాయకులు కె రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర నాయకులు కుర్రా రామారావు

విద్యార్థులకు విజ్ఞాన శిక్షణ

ప్రజాశక్తి కారంచేడు

జెవివి, యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నేర్చుకుందాం, ఆడుకుందాం, పాడుకుందాం విజ్ఞానం వినోదం కార్యక్రమం 9, 10 తరగతిల విద్యార్థులకు మండలంలోని స్వర్ణ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. తెనాలికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు శివ నాగేశ్వరరావు సైన్స్ గురించి వివిధ ప్రయోగాలు చేస్తూ పిల్లల్ని భాగస్వాములు చేస్తూ చెప్పిన పాఠం ఆకర్షించింది. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవడం ఎలా అనే అంశంపై ఉపాధ్యాయులు శ్రీరామ్ శ్రీనివాసరావు పిల్లలకు అర్థమయ్యేలా ఆకర్షణీయంగా బోధించారు. మానవుడు రోజువారి ఎదుర్కొనే సమస్యలను శాస్త్రీయంగా ఎలా పరిష్కరించుకోవాలి, ప్రతి అంశాన్ని ఏమిటి? ఎందుకు? ఎలా? అనే ప్రశ్నించుకోవాలని జెవివి రాష్ట్ర నాయకులు కుర్రా రామారావు వివరించారు. 'రేపటి పౌరులు' చలనచిత్రం ప్రదర్శించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులు ఆహ్లాదకరంగా అనేక కొత్త విషయాలు తెలుసుకుంటూ నేర్చుకుంటూ మధ్యాహ్నం అందరూ కలిసి భోజనం చేశారు. గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా గురజాడ చిత్రపటానికి నివాళి అర్పించారు. గురజాడ రాసిన 'దేశమును ప్రేమించుమన్నా' గీతాన్ని అందరూ కలిసి ఆలపించారు. విద్యార్థులు ఈ శిక్షణ ఉపయోగకరంగా ఉందని, అనేక కొత్త విషయాలు అనుభవ పూర్వకంగా తెలుసుకునేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నించారని వివరించారు. ఈ తరగతుల్లో సోమవారం లెక్కలు (గణితం) సులభంగా ఎలా అవగాహన చేసుకోవాలనే అంశంపై సామాజిక శాస్త్రాల గురించి, సినిమాలు, పాటల గురించి వివరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి పి కొండయ్య, కౌలు రైతు నాయకులు ఏడుకొండలు, హనుమంతరావు ద్రాక్షారపు శీను, సుబ్బారావు, వరికుట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడు జెడ్పి ఉన్నత పాఠశాలకు రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ సిసి కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వడ్లమూడి వేణుబాబు, ఎస్ఎంసి చైర్మన్ బుల్లిబాబు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కట్ట శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వడ్డవల్లి వీరనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

ఐక్య ఉద్యమాల ద్వారానే హక్కుల సాధన

'అంగన్వాడీల' అసోసియేషన్ రాష్ట్ర మహాసభలో ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎఆర్.సింధు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అంగన్వాడీలు ఐక్య ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎఆర్ సింధు పిలుపునిచ్చారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఒంగోలు కొత్త మార్కెట్ సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఆమె ముఖ్యవక్తగా మాట్లాడారు. అంగన్వాడీ సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు జి బేబి రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింధు మాట్లాడారు. కేవలం గౌరవ వేతనం పొందుతూ దేశ వ్యాప్తంగా పేదలకు పోషకాహారం అందిస్తూ సామాజిక బాధ్యతగా సేవ చేస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనంతో పాటు తగిన గౌరవం దక్కాలంటే ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనాలు అమలులో ఒక్కో రాష్ట్రం ఒక తీరుగా చెల్లిస్తున్నారని, గుజరాత్ లో కార్యకర్తలకు 24,800, హెల్పర్లకు రూ.20 వేల కోర్టు ద్వారా

బహిరంగ సభలో కళాకారుల ప్రదర్శన

వానపడుతున్నా సభలో కూర్చున్న మహిళలు

సాధించిన వైనాన్ని గుర్తు చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో కనీస వేతనం సాధించేందుకు ఐక్య పోరాటం చేయాలన్నారు.

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ కార్మిక వర్గం తలచుకుంటే ఏమయినా సాధించవచ్చని విశాఖ ఉక్కు కార్మికుల ఆందోళన, అంగన్వాడీల సమ్మె రుజువు చేశాయన్నారు. విశాఖ ఉక్కు కార్మికుల ఐక్యత వల్లనే ఒక్క శాతం కూడా ప్రైవేటీకరణ చేయలేకపోయారని గుర్తు చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న సంస్కరణలను ఎదిరించేందుకు పోరాటాలు ఉధృతం చేయాలని కోరారు.

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ కనీస వేతనం సాధించే వరకు ఉద్యమం ఆగదన్నారు. నాయకులు బేబీరాణి మాట్లాడుతూ ప్రాజెక్టు డైరెక్టర్ తాను ముఖ్యమంత్రి సోదరిగా ప్రకటించుకొని అంగన్వాడీలను వేధిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, సంఘం ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, అంగన్వాడీ సంఘ రాష్ట్ర నాయకులు పి రోజా, జిల్లా అధ్యక్షులు వై సత్యవతి మెడికల్ రీప్రజెంటేటివ్స్ అసోసియేషన్ నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు

నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు

డాక్టర్ చాపల వంశీకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని డాక్టర్ చాపల వంశీకష్ణ తెలిపారు. స్థానిక ఒంగోలు రాజీవ నగర్ రోడ్డులోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అందరికీ "శ్రీరామ్ ఆరోగ్య రక్ష " హెల్త్ కార్డ్ లు బహూకరించడం జరిగిందని, ఈ కార్డుల వలన విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు ఎప్పుడైనా ఆరోగ్యం బాగు లేనప్పుడు ఒంగోలు గుంటూరు రోడ్ లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు పొందవచ్చని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ప్రముఖ ఎముకలు కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకష్ణ తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, ప్రత్యేక అతిథిగా మండల విద్యాశాఖ అధికారి టీ కిషోర్ బాబు పాల్గొన్నారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాస్టర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం డాక్టర్ వంశీకష్ణ గారి చేతుల మీదుగా దాతలు బహూకరించిన కంప్యూటర్ ఓపెన్ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో డాక్టర్ వంశీకష్ణ, ఎంఈఓ కిషోర్ బాబు మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది మరియు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు గోపి పాల్గొన్నారు.

హెల్త్ కార్డులు అందజేస్తున్న డాక్టర్ వంశీకృష్ణ

హోం మంత్రిని కలిసిన జనసేన నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మంత్రి వర్యులు వంగలపూడి అనితని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

హోంమంత్రి అనితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రియాజ్, కంది రవిశంకర్

'ఉపాస్' ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి తడియరాదన సంఘం వారి ఆధ్వర్యంలో ఉపాస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి నిర్వహించారు. వైద్య శిబిరం నందు సుమారు 250 మందికి బి పి, షుగర్, ఈసిజి మరియు పి ఎఫ్ టి పరీక్షలు నిర్వహించారు. మెగా వైద్య శిబిరం నందు ఉపాస్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ చవల ఎముకలు కీళ్లు మరియు జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, డాక్టర్ శ్రీధర్ చివుకుల గుండె సంబంధ వైద్య నిపుణులు, ఇంటర్వెన్షనల్ కార్డియాలిజిస్టు, డాక్టర్ జయవర్ధన్ ఉల్చి ఎండోక్రినాలోజిస్ట్, డాక్టర్ ఎస్ రాధా, ప్రముఖ ప్రసూతి మరియు స్త్రీ వైద్య నిపుణులు మరియు డాక్టర్ మహేష్ వేమవరపు, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు పాల్గొన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించనవారిని పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. వైద్య శిబిరం నందు సుమారు 120 మందికి కంటి సంబంధ విజన్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా సాధారణ మరియు మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించుట కొరకు ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ నందు యెన్ టి ఆర్ వైద్య సేవ మరియు ఈ హెచ్ ఎస్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్టు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలియ చేశారు. ఈ వైద్య శిబిరం నందు పాల్గొన్న వారికి 15 రోజుల ఉచిత ఓ పి మరియు నిర్ణీత వైద్య పరీక్షలపై 50 % రాయితీ ఇస్తున్నట్టు హాస్పిటల్ వర్గాలు తెలియచేశారు. వైద్య శిబిరం నందు టి రామకష్ణ, పి విజయ కష్ణ, పి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రకాష్ చవల

నేటి నుంచి సెయింట్ థెరిస్సా నవదిన వేడుకలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు సెయింట్ థెరిస్సా చర్చి నవదిన, మహా జూబ్లీ వేడుకలు ఈనెల 22 నుంచి అక్టోబర్ 1 వరకు జరుగుతాయని చర్చ్ ఫాదర్ డిఎస్ పాల్ తెలిపారు నవ దిన వేడుకలలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, క్రైస్తవ గురువులతో దైవ సందేశాలు, దివ్య బలి పూజ జరుగుతాయన్నారు. నెల్లూరు బిషప్ డాక్టర్ డి మోజెస్, సహాయక బిషప్ పిల్లి ఆంటోనీ దాస్ వేడుకలలో పాల్గొంటారని, నగరంలోని క్రైస్తవులు, ప్రజలు ఈ నవధన వేడుకలలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలని కోరారు. అక్టోబర్ ఒకటో తేదీ పునీతా చిన్న తెరేసమ్మ పండుగను జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

డిజెఆర్ ట్రస్టు సేవలు ప్రశంసనీయం

హోంమంత్రి వంగలపూడి అనిత

వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పేద ప్రజలను ఆదుకునేందుకు డిజెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. స్థానిక గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 18వ వర్థంతి సందర్భంగా డిజెఆర్ ట్రస్టు, రోటరీ క్లబ్ సంయుక్తంగా 100 మంది వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంఆదివారం జరిగింది. తొలుత కార్యాలయ ఆవరణలోని స్వర్గీయ ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు మంత్రులు వంగవీటి అనిత, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డిబివి స్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లా డుతూ ప్రజానేతగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి,తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకులు దామచర్ల ఆంజనేయులు అని కొనియాడారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం ఆయన పరితపించేవారని, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కషి చేశారన్నారు. 2019లో వైసిపి ప్రభుత్వ హయాంలో ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని పార్టీ అధ్యక్షునిగా దామచర్ల జనార్ధనరావు నేతృత్వంలో 4 ఎమ్మెల్యే స్థానాలలో టిడిపి గెలుపొందిందన్నారు. ఒంగోలు నగరంలో 100 మంది విద్యార్థులకు ఫీజులతో పాటు ఉచిత విద్యను అందిస్తున్నారన్నారు. డిజెఆర్ ట్రస్టు నిర్వాహకులు ఎమ్మెల్యే దామచర్ల సతీమణి నాగ సత్యలత, కుమార్తెలు దామచర్ల అనీషా లక్ష్మి, తనూజ లక్ష్మిని హెూం మంత్రి అభినందించారు. అనంతరం 60 మందికి రూ.10 లక్షల విలువైన వీల్‌చైర్స్‌ను మంత్రులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పర్చూరు, చీరాల, గిద్దలూరు ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎం కొండయ్య, ముత్తుముల అశోక్ రెడ్డి, దర్శి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జిలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కె.సీతారామయ్య, ఎమ్మెల్యే దామచర్ల సతీమణి దామచర్ల సత్యలత, రవిశంకర్ గ్రూపు అధినేత, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వికలాంగులకు వీల్‌చైర్స్ పంపిణీ చేస్తున్న హోంమంత్రి అనిత

23న మహాధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ : 12వ పిఆర్సి అమలు, సమ్మెకాలం వేతనాల చెల్లింపు సహా ఇతర డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ కార్మికుల రాష్ట్రవ్యాప్తంగా రెండో దశ పోరాటం చేపట్టాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఉమామహేశ్వరరావు కోరారు. ఆదివారం నాడు ఒంగోలు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికుల గేటు మీటింగులో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 23న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ టీ.మహేష్, యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, నాయకులు రంపతోటి శ్రీనివాసరావు, కె.యాకోబు, అరుణ, పిచ్చయ్య పాల్గొన్నారు.

కిట్లు అందజేస్తున్న మురళీకృష్ణ

నిత్యావసర కిట్లు అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్‌లో మాన్‌కైండ్ ఫార్మా కంపెనీ వారు నిత్యావసర కిట్లు అందచేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి సిహెచ్ నాగరాజు మాట్లాడుతూ తాము వ్యాపారం రంగంతో పాటు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగానే కిట్లు అందచేయటం జరిగింది అని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ, డాక్టర్ గణపర్తి కమల హాసన్, షేక్ సర్దార్ భాష, పోకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి - బాపట్ల

డాక్టర్ ఎస్ విజయమ్మ

జిల్లాలో ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల వల్ల నమోదవుతున్న సీజనల్ వ్యాధుల కారణంగా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫోన్ నెంబర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ ఆదివారం తెలిపారు . ప్రజలకు ఏవైనా ఆరోగ్య ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు. ఆరోగ్య సమస్యలపై అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూం ఫోన్ నెంబర్ 08643 220226కు ఫోన్ చేసి తగిన సలహాలు, సూచనలు పొందాలని కోరారు.

ఉపాధ్యాయురాలు శారదను సత్కరిస్తున్న దృశ్యం

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని సూరవరపుపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎంవిఆర్‌ఎల్‌పి శారద ఈ నెల 5న ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు జిల్లా అధికారులు, మంత్రులు ద్వారా అందుకున్న ఆమెకు ఎస్‌టియు నాయకులు సన్మానం చేశారు. ఆమె కృషిని ప్రశంసించారు. బాపట్లలో జరిగిన ఎస్‌టియు సమావేశంలో సన్మానం చేశారు. అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్ పాల్గొన్నారు. సన్మానం పొందిన శారదను ఎంఇఒ గోపి, ఉపాధ్యాయులు శ్రీను, వెంటటనారాయణ, రామతులసి, కొండమ్మ అభినందించారు.

మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సెయింట్ ఆన్స్ కాలేజీలో ట్రీ ప్లాంటేషన్

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ట్రీ ప్లాంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటన విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల భాగంగా ట్రీ ప్లాంటేషన్ చేపట్టామని తెలిపారు. బాలికల హాస్టల్ ప్రాంగణంలో 50 మొక్కలు నాటినట్లు ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి జ్యోతిస్వరూప్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కన్వీనర్ ఎస్‌కె మీరావలి పాల్గొన్నారు.

గుండెపోటుతో వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని సజ్జాపురం ఎస్సీ కాలనీకి చెందిన వైసిపి ఎస్సీ సెల్ మండల నాయకులు అనంతవరపు రవికుమార్ (35) ఆదివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వైసిపి ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఆయన మృతి పట్ల వైసీపీ నాయకులు, కార్యకర్తలు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అతని కుటుంభ సభ్యులకు సానుభూతి తెలిపారు. మంచి కార్యకర్తను కోల్పోయామని నాగేశ్వరరావు అన్నారు.

గురజాడ సాహిత్యం అభ్యుదయం

బాపట్లలో గురజాడ చిత్రపటానికి నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

'దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్' అంటూ దేశ ఉనికిని నిర్వచించిన అభ్యుదయ కవి గురజాడ అప్పారావు అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. గురజాడ 163వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. 'కన్యాశుల్కం', 'బాల్య వివాహాలు' వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపటానికి సాహిత్యం ద్వారా నిరంతర కృషి చేశారని అన్నారు. ప్రజా కవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్, మర్రి మాల్యాద్రిరావు, సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫి, ఎం జాకబ్, దగ్గుమల్లి శామ్యూల్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, కె కాళిదాసు పాల్గొన్నారు.

చీరాల : తెలుగు సాహిత్యంలో గురజాడ అప్పారావు రచనలు అజరామరంగా నిలిచి వుంటాయని లైబ్రేరియన్ అంగలకుర్తి ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో మహాకవి గురజాడ అప్పారావు జయంతి సభ ఆదివారం నిర్వహించారు. సభలో ప్రసాద్ అధ్యక్షోపన్యాసం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ బీరం సుందరరావు, శ్రీరామ్ కోటేశ్వరరావు, బత్తుల పాపారావు, ప్రసాద్, తిరుపతమ్మ పాల్గొన్నారు.

అమృతలూరు : అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్, ఈజెకె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా అవార్డు ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ (యాక్ట్) వ్యవస్థా పకులు ఆళ్ళమూడి ప్రభాకర్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాహితీ రంగంలో కృషి చేసిన వారికి అవార్డులు అందించనున్నట్లు తెలిపారు. గత 25ఏళ్ల నుంచి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు తెలి పారు. గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి సాహిత్య రంగానికి కృషి చేసిన వారికి అవార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు.

నివాళులు అర్పిస్తున్న లైబ్రేరియన్ అంగలకుర్తి ప్రసాద్

జాషువా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ట్రస్ట్ సభ్యులు

వైసిపి ఉపాధ్యాయ సెక్రటరీగా 'చిలుమూరు'

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వైసిపి ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా మండలంలోని పెదలంక గ్రామానికి చెందిన డాక్టర్ చిలుమూరు రామ్మోహనరావు ఎన్నికయ్యారు. మాజీ సిఎం, వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు చొరవతో వైసిపి ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా రామ్మోహనురావును ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20ఏళ్లుగా పార్టీలో కష్టపడి పనిచేసినందుకు గుర్తించి తనకు ఈ పదవి అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రామ్మోహనరావుకు ఈ పదవి దక్కటం పట్ల వైసిపి మండలం కన్వీనర్ పడమట శ్రీనివాసరావు, జోషి కాంత్, కారుమూరు నరేష్, రాజేష్, ప్రవీణ్ అభినందనలు తెలిపారు.

డాక్టర్ రామ్మోహనరావును అభినందిస్తున్న దృశ్యం

వెంకటకృష్ణారావు కృషి మరువలేనిది

ప్రజాశక్తి - నగరం

స్థానిక వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల వ్యవస్థాపక సెక్రటరీ నాదెళ్ల వెంకటకృష్ణరావు 29వ వర్ధంతి సందర్భంగా కళాశాల్లో ఘనంగా స్మారక ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడారు. నాదెళ్ల వెంకటకృష్ణరావు దూరదృష్టి కలవారిని అన్నారు. కళాశాల స్థాపించడంలో ఆయన కృషి ఎనలినిదని అన్నారు. వీరు క్రమశిక్షణతో అంకిత భావం కలవారిని అన్నారు. ఆయన లేని లోటు తీరనిదని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో కళాశాల మొదటి స్థానంలో ఉండడంలో ఆయన పాత్ర ఎనలేనిదని అన్నారు. కళాశాలకు ఎన్నో సేవలు చేసి ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకులైన బోటనీ అధ్యాపకులు కె సాంబ శివరావు, వల్లభనేని విష్ణువర్ధన్‌ను ఘనంగా సన్మానించారు. పి శ్రీనివాసరావు, పి వెంకటనారాయణ, ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి నాయుడురెడ్డి, సూపర్డెంట్ పి అమరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వల్లభనేని బుచ్చయ్యచౌదరి

వైసిపి కార్యకర్త థామస్ మృతి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్త పేర్లి థామస్ (42) మృతికి వైసిపి నాయకులు నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయంను వైసిపి ఇంచార్జ్ గాదె మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కటారి అప్పారావు చేతుల మీదగా అందజేశారు. పరామర్శించిన వారిలో వైసిపి జిల్లా కార్యదర్శి కోట.శ్రీనివాసరావు, సర్పంచ్ మల్లా అంజమ్మ, శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ యద్దనపూడి హరిప్రసాద్, వైసిపి నాయకులు జంగా అనిల్, జంగా వంశీ, తానీకొండ రాజాలు, కూరాకుల భూషణం, పల్లెపోగు ఆదియ్యా, కంచనపల్లి రమేష్, పేర్ని హరి, బోగాది రవి ఉన్నారు.

బద్రారెడ్డిని కలిసి వైసిపి నాయకులు

భద్రారెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువుకు చెందిన వైసిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పోపూరి వెంకయ్య, కేసరి చెన్నారెడ్డి, ఖాదర్ బాషా, శ్రీనివాసరావు తదితరులు అద్దంకి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జి చింతలపూడి అశోక్ కుమార్‌తో కలిసి ఆదివారం ఒంగోలు లాయర్ పేటలో నివాసం ఉంటున్న అద్దంకి మాజి ఎఎంసి చైర్మన్ వైవి భద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రారెడ్డి మాట్లాడుతూ వైసిపికి గ్రామాల్లో బలంగా పునాదులు వేయాలని తెలిపారు.

గుళ్ళపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్ ఇంటర్న్‌షిప్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్‌లో ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్నారు. స్థానిక అభిరుచి రెస్టారెంట్‌ను సందర్శించారు. అక్కడి ఆహార పదార్థాల తయారీ, నిల్వ, శుభ్రత, సర్వింగ్ ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులకు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉన్న అవకాశాలు, నైపుణ్యాలు, భవిష్యత్ ఉపాధి అవకాశాల గురించి అవగాహన కలిగించేందుకు ఈ సందర్శన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఒకేషనల్ ఉపాధ్యాయులు ధ్యాన్ చంద్ అన్నారు. పాఠశాల హెచ్‌ఎం కోనేటి కవిత పాల్గొన్నారు.

డివైడర్ మీదకు ఎక్కిన కంటైనర్

డివైడర్ మీదకు ఎక్కిన కంటైనర్

ప్రజాశక్తి - పంగులూరు

కంటైనర్ లారీని నడుపుతున్న డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో కంటైనర్ లారీ డివైడరుపైకి ఎక్కిన సంఘటన మండలంలోని జాగర్లమూడి వారిపాలెం వద్ద ఫ్లై ఓవర్ దగ్గర జరిగింది. ఆదివారం ఉదయం 11.45 గంటల సమయంలో జరిగింది. గుంటూరు జిల్లా బోయపాలెం నుండి పొగాకు కంటైనర్ లారీ చెన్నై వెళుతుంది. ఈ కంటైనర్ లారీ జాగర్లమూడి వారిపాలెం ఫ్లై ఓవర్ దగ్గరకు వచ్చే సమయంలో డ్రైవర్ సత్తివేలు నిద్రమత్తులోకి జారుకున్నాడు. లారీ అదుపుతప్పి డివైడర్ మీదకు ఎక్కింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. ఇతన్ని హైవే అంబులెన్స్‌లో మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద వివరాలు రేణింగవరం ఎస్ఐ, సిబ్బందికి తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేసినట్లు హైవే మొబైల్ సిబ్బంది తెలిపారు. డ్రైవర్ స్వగ్రామం మార్టూరుగా తెలిసింది.

వైభవంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం ఆధ్వర్యంలో దసరా నవరాత్రి వేడుకలు ఈ నెల 22న ప్రారంభమై అక్టోబర్ 6 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి రోజూ విభిన్న సాంస్కృతిక, హరిదాసుల కీర్తనలతో ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు దేవస్థానం అధ్యక్ష, కార్యదర్శులు పొగదండ వెంకట సుబ్బారావు, అందే రవి కుమార్ ఆదివారం తెలిపారు. అక్టోబర్ 2న విజయదశమి సందర్భంగా శోభాయాత్ర నిర్వహిస్తారని తెలిపారు.

ప్రజాశక్తి
సోమవారం 22 సెప్టెంబర్ 2025

దర్శి రోడ్డులో రాకపోకలు నిలిపేసిన పోలీసులు

నీట మునిగిన పొలాలు

ప్రజాశక్తి - అద్దంకి

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొక్కజొన్న, వరి, మిరప పంట పొలాలు నీట మునిగాయి. కొన్ని గ్రామాల్లో బొప్పాయి తోటలు నేల మట్టం అయ్యాయి. భారీగా పంట నష్టం కావడంతో రైతుల లబో దిబో మంటున్నారు. అధికారులు గ్రామాలకు వెళ్లి పంట పొలాలు పరిశీలించి నష్టపరిహారం పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. ముండ్లమూరు వద్ద ద్వారనపు వాగు ఉధృతంగా ప్రవహిస్తుడంతో దర్శి, అద్దంకి వైపు రాకపోకలు కొద్దిసేపు నిలిచిపోయాయి. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ రామరాజు

పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని ఈపురుపాలెం ఎన్టీఆర్ ఆటోనగర్ అభివృద్ధికి కృషి చేసిన కూటమి ప్రభుత్వంకు పారిశ్రామిక వేత్తలు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ రామరాజు తెలిపారు. ఆదివారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. పరిశ్రమలు స్థాపించేందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, ఎపిఐఐసి సహకారంతో సభ్యులందరూ తమ పరిశ్రమల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్ రామరాజు, ప్రధాన కార్యదర్శి ఎన్ శ్యామ్ ప్రసాద్, కోశాధికారి కె శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎం గోవింద్, సహాయ కార్యదర్శి ఐ హనుమంతరావు, కమిటీ సభ్యులు సీతారామశర్మ, భీమా లీలాకృష్ణ, షేక్ ఖాసీం, డి లెనిన్, బి కళ్యాణ్, ఎ రాఘవరెడ్డి, ఇ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గాయపడ్డ క్షతగాత్రుడు

అంబులెన్స్, బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - కొల్లూరు

కొల్లూరు, తెనాలి రహదారిపై గాంధీ నగర్ వద్ద అంబులెన్స్, పల్సర్ బైక్ ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. రేపల్లె నుండి పేషెంటును ఎక్కించుకొని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళుతున్న అంబులెన్స్ తెనాలి నుండి కొల్లూరు వస్తున్న కొల్లూరు గ్రామానికి చెందిన షేక్ నరేష్, పాలపర్తి కోటేశ్వరరావును అంబులెన్స్ ఢీ కొనడంతో గాయాలు అయ్యాయి. ఎస్ఐ జానకి అమరవర్ధన్ ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

మురుగు కుంటలతో ప్రజలకు తిప్పలు

- గ్రామం మధ్యలో ఖాళీ స్థలాల్లో మురుగునీరు
- ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వైనం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

గ్రామ మధ్యలో కొంత సొంత స్థలాలు మురుగు నీటితో నిండిపోయి చుట్టుపక్కల గ్రామస్తులకు ఇబ్బంది కలిగిస్తున్నప్పటికీ ఆ స్థలాల యజమానులపై పంచాయతీ, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఒక సీజన్ అంటు లేకుండా నిత్యం మురుగునీరు నిలబడి పెద్ద పెద్ద చెట్లు పెరిగి దానిలో ఆకులు, అలములు రాలి దుర్వాసన వెదజల్లుతుంది. దోమలకు నిలయంగా మారింది. భట్టిప్రోలు పంచాయతీలో నడిబొడున సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో 2ఎకరాలపైగా భూమి మురుగు నీటితో ఉంది. దీంతో ఎన్నో ఏళ్లుగా ఆ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. సొంత స్థల యజమానులకు ఎలాంటి అవసరతలు లేవు. మరి కొన్నేళ్లు పోతే స్థలానికి మరింత ధర పలుకుతుందనే దృక్పథంతో ఈ స్థలాలు వదిలేశారు. దీని కారణంగా ఆ స్థలాలకు చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు, సమీపంలో ఎస్టీ కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వీరంతా దుర్వాసన వెదజల్లుతున్న మురుగునీటిలోనే జీవనం కొనసాగించిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

ఖాళీ స్థలాలపై పంచాయతీ చర్యలేవి?

గ్రామంలో అవసరానికి మించి స్థలాలు ఉన్న యజమానులపై పంచాయతీ అధికారులు ఎలాంటి

గ్రామం మధ్యలోని సొంత స్థలాల్లో మురుగు

చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. ఈపాటికే ప్రభుత్వం పంచాయతీలు ఆర్థిక వనరులను గుర్తించి పన్నుల రూపంలోనైన పంచాయతీ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని నిర్దేశించింది. ఆమేరకు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు ఇటీవల శిక్షణ తరగతులు నిర్వహించారు. భట్టిప్రోలులో ఈ స్థలాలు మాత్రమే కాదు 7, 8 వార్డుల్లో 10 ఎకరాలకుపైగా ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఇవి మురుగునీటితో నిండిపోయి వర్షాల సమయంలో ఎగతట్టి గృహాల్లోకి ప్రవేశించే ఘటనలు ఉన్నాయి. ఈ ఖాళీ స్థలాల్లో వర్షపు నీళ్ల నిలిచి ఇబ్బందులు పెడుతున్న విషయంపై పంచాయతీ కార్యదర్శి మాఝీ నాయక్ మాట్లాడుతూ ఖాళీ స్థలాలకు భూ యజమానులను గుర్తించి చట్టప్రకారం నోటీసులు జారీ చేస్తామని అన్నారు. ముందుగా పూడ్చుకునేందుకు చర్యలు చేపట్టాలని, అప్పటికి పూడ్చకపోతే దానిపై పన్నులు విధించేందుకు తీర్మానం చేసి అమలు చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిర్లక్ష్య ధోరణి

ప్రజాశక్తి - బాపట్ల

ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి అవలంబించడంతో ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నార న్నారని ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసెఫ్ సుధీర్ బాబు అన్నారు. స్థానిక ఎన్జీఓ హోంలో ఎస్‌టియు జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యా యులకు రావాల్సిన పెండింగ్ డిఏలు, ఐఆర్‌లు చెల్లించకుండా ఉపాధ్యా యులతో దోబూచులాడు తతుందని అన్నారు. సమావేశంలో అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు కేటాయిస్తూ విద్యా బోధన నుండి ఉపాధ్యాయులను దూరం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిటీ రాజీనామా చేస్తే ఇంత వరకు పిఆర్‌సి కమిటీ నీయమించ లేదని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు దుశ్శాలువ, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఆర్థిక కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఎకె జిలానీ,గుగ్గిలం ఉదయశంకర్, చందా నరసింహారావు, డివి సుబ్బారావు, ఉపాధ్యాయ వాణీ కన్వీనర్ పివి నాగరాజు, మహిళా కన్వీనర్ షేక్ ఆదంబీ, అదనపు ప్రధాన కార్యదర్శి నూర్ భాషా సుభాని, ముజఫర్ జానీ, గవిని శ్రీనివాస్, తోట శివయ్య, నారాయణ, జిలానీ, నారాయణ మూర్తి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

4న దేవాంగ సత్రం ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని నీలకంఠ పురం అనాధ వృద్ధ శరణాల యంలో రాష్ట్రవ్యాప్త దేవాంగ ప్రతినిధులు సమావేశం ఆదివారం నిర్వహిం చారు. సభకు ఆశ్రమాలయ కన్వీ నర్ సత్రం మల్లేశ్వర రావు అధ్యక్షత వహించారు. మహా పుణ్యక్షేత్రమైన తిరుపతి పట్టణంలో రైల్వే స్టేషన్‌కు అతి సమీపంలో రూ.45 కోట్లతో కార్పొరేట్ స్థాయిలో శ్రీ శ్రీనివాస ఉమా రామలింగేశ్వర నిత్య అన్నదాన దేవాంగ సత్రం నిర్మాణం జరిగినట్లు తెలిపారు. అక్టోబర్ 4న అత్యంత వైభవంగా దేవాంగ దాతలు, పెద్దలు బొమ్మన దుర్గాప్రసాదరావు దంపతులచే ప్రారంభించనున్నట్లు తెలిపారు. సత్రం అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాద్, ఊటుకూరి సుబ్రహ్మణ్యం, బండారు ఆనంద్ ప్రసాద్, సత్రం ప్రధాన కార్యదర్శి నక్కిన చిన్న వెంకటరాయుడు, పొన్నూరు మున్సిపల్ మాజీ చైర్మన్ సజ్జా హేమలత, బండ్ల తిరుమల దేవి, పృధ్వి అరుణ, పిచ్చుక శ్యాము, అల్లంకి నాగేశ్వరరావు సత్రం నిర్మాణానికి సహకరించిన దాతలు పసుమర్తి మల్లికార్జునరావు, బట్ట సురేష్, లేళ్ళ వెంకటేశ్వరావు, గుంటూరు వసూంధర్రావు, బట్ట బద్రీనాథ్, చల్లా రామారావు, సజ్జా శివయ్య, కూర్మ రాహుల్ జి, అరుణ్ బాబు, బండ్ల బాబు పాల్గొన్నారు.

శింగరకొండ ఆలయంలో పూజలు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ క్షేత్రంలో కొలువైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి భాద్రపద మాసం పుబ్బ నక్షత్రం ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా దశ సహస్ర కదళీ ఫలపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా చిలకలూరి పేటకు చెందిన దొడ్డా నాగజ్యోతి, హర్షిత పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవస్థానం వేదపండి తులు, అర్చకులు ఉభయదాతలను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేటి నుంచి బతుకమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని అనుమల్లిపేట శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు మందిరం వద్ద సోమవారం నుండి ప్రారంభ మగు శ్రీ బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మహిళలు వైభవంగా పసుపుతో అలంకరించారు. రాజ్యలక్ష్మి, అనంతలక్ష్మి, తులసి, భారతి, పార్వతీ, కోటేశ్వరమ్మ నిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవ స్థానం నందు దసర శరన్నవరాత్రుల దాతల పుస్తకా లు ఆదివారం ఆవిష్కరించారు. ముత్తు కుమరన్, పత్తి ముత్తు కుమరన్, కార్యదర్శి శశ్రీరాం గోవర్ధన్, చుండూరి గాయత్రి, అమరా సునిత పాల్గొన్నారు.

నాయుడువారిపాలెం విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు

ప్రజాశక్తి - కారంచేడు

నాయుడు ధనూష

మండలంలోని నాయుడు వారి పాలెంకు చెందిన విద్యార్థిని నాయుడు ధనూష ఎంబిబిఎస్ సీట్ సాధించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన యుజిసి నీట్ పరీక్షల్లో 543 మార్కులు సాధించి అఖిల భారత స్థాయిలో 15618వ ర్యాంకు సాధించారు. ఇటీవల విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన కౌన్సిలింగ్లో జనరల్ కేటగిరిలో గుంటూరు వైద్య కళాశాలలో స్వీట్ సాధించారు. చిన్నతనం నుంచి డాక్టర్ రావాలనే తన కల నెరవేరిందని, దీనికోసం రోజుకు 10 గంటలపైగా ప్రణాళిక అబద్ధంగా చదివానని చెప్పారు. దీనికి తమ తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అన్నారు. ఈనెల 22 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని చెప్పారు. విద్యార్థిని తండ్రి నాగేశ్వరరావు ఒక ప్రైవేటు కళాశాలలో లెక్చరర్, తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తు న్నారు. ఈ సందర్భంగా విద్యార్థినికి తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

కండక్టర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

జంగారెడ్డిగూడెం డిపో కండక్టర్ కుసుమ కుమారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లైన్ డ్యూటీలకు పంపించాలని ఎపిఎస్ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం కుమార్, పి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. కుసుమ కుమారి డ్యూటీలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను చిన్న వీడియోలో పేర్కొన్న కారణంగా డ్యూటీ ఇవ్వకుండా విధులకు నిలుపుదల చేయడం దుర్మార్గపు చర్యని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం తమ సమస్య చెప్పుకునే వాక్కు, స్వాతంత్రం పౌరులతో పాటు ఉద్యోగులకు ఉందని, డిపో మేనేజర్ చర్యలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. తక్షణమే పై అధికారులు జోక్యం చేసుకొని కుసుమ కుమారుని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సైబర్ మోసాలకు లోనవకండి

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇటీవల పెరిగిన సైబర్ మోసాలపై జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ జి సురేష్ సూచించారు. తెలియని నంబర్లు, వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్, వాట్సాప్ వీడియో కాల్స్ ద్వారా బెదిరింపులు, మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. అపరిచితుల ఫోన్ కాల్స్‌కు భయపడ కుండా వారి మాటల మాయలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఒటిపిలు ఎవరికీ చెప్పవద్దని అన్నారు. మీపై కేసులున్నాయని, అరెస్ట్ చేయబోతున్నామని ఫోన్ చేసి భయపెట్టే ప్రయత్నాలు చేస్తే భయపడవద్దని అన్నారు. అలాంటి ఫోన్ వచ్చిన వెంటనే 1903 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని చెప్పారు. దగ్గరలోని పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని చెప్పారు.


అవార్డులు అందజేస్తున్న దృశ్యం

చిత్రలేఖనంలో శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పెయింటింగ్, చిత్రలేఖ నందు ఈనెల 19 నుండి ఆదివారం వరకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు కలశం ఫైన్ ఆర్ట్స్ అకాడమీ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అత్యంత నైపుణ్యం ప్రదర్శించిన 50 మంది విద్యార్థులకు అవార్డులు అందించడం ఫైన్ ఆర్ట్స్ అకాడమి డైరెక్టర్ డి అనూష మెమోటోస్ అందించారు. కార్యక్రమంలో మహిళలు ఉత్సాహవంతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూరియా వినియోగంపై ప్రత్యేక దృష్టి

- నల్లబర్లీ పొగాకు సాగు చేయొద్దు
- ఖరీఫ్‌లో పంటల సాగు 65.07 శాతం
- జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఖరీఫ్ 2025లో రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా నల్ల బర్లీ పొగాకు రైతులు ఎవరూ సాగు చేయవద్దన్నారు. లోటు వర్షపాతం కారణంగా ఇప్పటి వరకు ఖరీఫ్ సీజన్‌లో 43 శాతం పంటల సాగు అయ్యాయన్నారు. నాట్లు వేసేందుకు మరింత సమయం ఉండటంతో పంటలు మరింత సాగయ్యే అవకాశాలు ఉన్నాయి. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న రాయితీలను డిఎఓ ప్రజాశక్తికి వివరించారు. అవన్నీ ఆయన మాటల్లోనే...

కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు చేపట్టాం. ఖరీఫ్, రబీ సీజన్‌లో వారికి అవసరమైన విత్తనాలు, రాయితీలు, ఎరువులు, పురుగు మందులు, అందించేందుకు కృషి చేస్తున్నాం. భూసార పరీక్షలతో పాటు, ఈ-క్రాప్ నమోదు, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలను వ్యవసాయ శాస్త్రవేత్తలు అందిస్తున్నారు

ఎరువులపై రైతులు ఆందోళన చెందవద్దు

ఖరీఫ్ -2025లో రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలు ఎవరూ ఆందోళన చెందవద్దు. ఈ ఏడాది ఖరీఫ్‌కు మొత్తం 54,468 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయి. 2025 ఏప్రిల్ నెల 1 నాటికి మిగిలిన ఎరువులు 27,111 మెట్రిక్ టన్నులు మొత్తం 71,881 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు 39, 298 మెట్రిక్ టన్నుల ఎరువులు విక్రయించగా, 32,583 మెట్రిక్ టన్నుల ఎరువులు వివిధ కేంద్రాలలో ఉన్నాయి. యూరియా ప్రైవేట్ హోల్‌సేలర్స్ వద్ద 26.26 మెట్రిక్ టన్నులు, ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద 1039.15 మెట్రిక్ టన్నులు, ఏఆర్ఎస్‌కె/ఎఫ్‌పిఒ వద్ద 32.67 మెట్రిక్ టన్నులు, సొసైటీల వద్ద 64.67 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ రిటైలర్స్ వద్ద 1533.30 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాలలో 1233.85 మెట్రిక్ టన్నులతో కలిపి 3982.96 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. సెప్టెంబర్ నెలకు సంబంధించి 4275 మెట్రిక్ టన్నులు అవసరం కాగా 2500 మెట్రిక్ టన్నుల ఎరువులు వచ్చాయి.

ఖరీఫ్‌లో 65.07శాతం సాగు

ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 1,20,102 హెక్టార్లకు 84013హెక్టార్లల్లో వివిధ పంటలు సాగయ్యాయి. లోటు వర్షపాతం కారణంగా ఖరీఫ్‌లో తక్కువ స్థాయిలో పంటలు సాగయ్యాయి. జూన్ నెలలో 35 శాతం లోటు వర్షపాతం, జులైలో సాధారణ వర్షపాతం, ఆగస్టులో 33 శాతం అధిక వర్షపాతం నమోదు కాగా సెప్టెంబర్‌లో 10 శాతం లోటు వర్షపాతం నమోదైంది. దీంతో 43.82 శాతం మాత్రమే పంటలు సాగు అయ్యాయి.

నల్లబర్లీ పొగాకు సాగు చేయొద్దు

రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా నల్ల బర్లీ పొగాకును రైతులు ఎవరూ సాగు చేసి నష్టపోవద్దు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 4 స్థాయిల్లో టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటయ్యాయి. జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలో కలెక్టర్ ఛైర్మన్‌గా ఎస్‌పి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, లీగల్ ఆఫీసర్ కమిటీలో ఉంటారు. నల్లబర్లీ నారు పెంచినా, సాగు చేస్తే పొలాన్ని దున్నేస్తారు. నారు పెంచే నర్సరీ యజమానులకు నోటీసులిస్తారు. డివిజనల్ స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఆర్డీవో ఛైర్మన్‌గా వ్యవసాయ సహాయ సంచాలకులు కన్వీనర్‌గా, డిఎస్‌పి, డిప్యూటీ డిఎం,హెచ్ఒ, ఒక రైతు సభ్యులుగా ఉంటారు. మండల స్థాయి కమిటీలో తహశీల్దార్ ఛైర్మన్‌గా, మండల వ్యవసాయ అధికారి, మెడికల్ ఆఫీసర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సభ్యులుగా ఉంటారు. వీరు ప్రతివారం పర్యటించి నల్ల బర్లీ సాగుపై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీకి నివేదికలు ఇవ్వాలి. రైతులు వైట్ బర్లీ సాగు చేస్తే సంబంధిత కంపెనీతో అగ్రిమెంట్ పత్రాలు ఇవ్వాలి.

మాట్లాడుతున్న హోం మంత్రి వంగలపూడి అనిత

దామచర్ల, ఎన్టీఆర్ విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-టంగుటూరు

నీతి, నిజాయతీతో మంచిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఎనలేని సేవ చేసిన దామచర్ల ఆంజనేయులు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి.. ఒక పర్యాయం మంత్రిగా పనిచేశారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కొనియాడారు. టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలో నందమూరి తారకరామారావు, దామచర్ల ఆంజనేయులు, పరిటాల రవీంద్ర విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆదివారం నాడు హోం మంత్రి వంగలపూడి అనిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని.. విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ తెలుగుదేశం అంటేనే ఈ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం పథకాలలో సూపర్ సిక్స్ పథకాలు అమలుచేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి తెలిపారు. ఎన్టీఆర్ సిఎంగా ఉమ్మడి రాష్ట్రంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. దామచర్ల ఆంజనేయులు ఈ ప్రాంత రైతులు, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడ్డారని మంత్రి స్వామి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సిఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ఎన్ని ఇబ్బందులున్నా ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామని మంత్రి స్వామి తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పోలీసు స్టేషన్లకు నూతన భవనాలు నిర్మించాలని రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యన్నారాయణ హోం మంత్రి వంగలపూడి అనితని కోరారు. కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఏపి టూరిజం ఛైర్మన్ నూకసాని బాలాజీ, గొట్టిపాటి లక్ష్మి, చీరాల ఎమ్మెల్యే యం.యం.కొండయ్య, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, టిడిపి టంగుటూరు అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, టిడిపి జరుగుమల్లి అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, బెల్లం జయంత్‌బాబు, టంగుటూరు సొసైటి చైర్మన్, రాచగర్ల వెంకట్రావు, మక్కెన హరిబాబు పాల్గొన్నారు.

బీచ్ ఫెస్టివల్‌కు

ప్రజలు అధికంగా వచ్చేలా ప్రణాళికలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బీచ్ ఫెస్టివల్ కు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చే విధంగా ప్రచార ప్రణాళికల తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పర్యాటకశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 26 నుంచి 28వ వరకు సూర్యలంకలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి సామాజిక మాధ్యమాలలో, ఇతర ప్రచార సాధనాల గురించి పర్యాటకశాఖ అధికారులను ఆరా తీశారు. జిల్లాలోని జీడిపప్పు పరిశ్రమ, ఆక్వా రంగం, చీరాల చేనేత వస్త్రాల తయారీ గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా, వారిని ఆకర్షితులు చేసే విధంగా సామాజిక మాధ్యమాలు ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, యూట్యూబ్ ల ద్వారా ప్రచారం చేయాలని చెప్పారు. సూర్యలంక బీచ్ అందాలను, బీచ్ ఫెస్టివల్ లో నిర్వహించే కార్యక్రమాల గురించి ప్రజలకు తెలిసే విధంగా వీడియోల చిత్రీకరణలో స్పష్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో నిడివి ఒక నిమిషం కంటే తక్కువ ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో అప్లోడ్ చేసే వీడియోలను అందరూ సులువుగా చూసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యలంక బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్ వంటి పట్టణాలలో, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి పట్టణంలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లో, బస్సులపై, ఆటోల పై, రైళ్లపై బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి ప్రచార స్టిక్కర్లను అతికించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కరపత్రాలను ముద్రించాలన్నారు. స్థానిక మీడియా ద్వారా, సినిమా థియేటర్లలో, రేడియో మిర్చి ల ద్వారా సూర్యలంక బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి ప్రచారం చేయాలన్నారు. బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సూర్యలంకలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టూరిజం శాఖ సాంకేతిక అధికారులను ఆరా తీశారు. డయాస్ ఏర్పాట్లు, ప్రముఖుల కొరకు సీట్ల ఏర్పాటు, కార్యక్రమాల వీక్షకు వచ్చే వారి కోసం సీట్ల ఏర్పాటు, స్టాల్స్, హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులకు వేరువేరుగా గ్రీన్ రూమ్, మీడియా పాయింట్లకు రూమ్ ఏర్పాట్లు పై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రముఖులకు, అధికారులకు, మీడియా వారికి వేరువేరుగా పాసులు అందజేయాలన్నారు. హరిత రిసార్ట్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ హరిత రిసార్ట్ మేనేజర్ కు పలు సూచనలు చేశారు. హరిత రిసార్ట్ లో ఉన్నటువంటి రూములను బీచ్ ఫెస్టివల్స్ ముగిసే వరకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ సీఎం సి ఓ పద్మారాణి, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎస్.ఈ ఈశ్వరయ్య,డిఈలు, ఏఈలు, ఏపీ టూరిజం అథారిటీ బందసభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్ వి.వినోద్ కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ వి.వినోద్ కుమార్

భద్రతా ఏర్పాట్ల పరిశీలన

బాపట్ల సూర్యలంక సముద్రతీరంలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ వేడుకలలో పాల్గొనేందుకు సెప్టెంబర్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా సూర్యలంకకు వస్తున్న నేపథ్యంలో యాత్రికులు, వివిఐపి వాహనాల పార్కింగ్, స్టాల్స్ ఏర్పాటు, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసే ప్రదేశాలను, సభా ప్రాంగణాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పరిశీలించి పోలీసు అధికారులకు పలు ఆదేశాలు చేశారు. కార్యక్రమంలో బాపట్ల ఎస్‌బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావిజ్ఞప్తుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో ప్రజల సమస్యల అర్జీలపై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని తెలిపారు.మీకోసం.ఏపి.జీవోవి.ఇన్ వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.